# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం - రాజమహేంద్రవరం

మీడియా సెల్ (ANUR)

&


# సాక్షి దినపత్రిక



సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ వెబినార్

## అంశం

## కోవిడ్19 - మీడియా సేవలు



**తేదీ : 27-06-2020**

**సమయం : ఉ.10.00 - మ.01:00 వరకు**

**వార్తయందు జగమువర్ధిల్లుచున్నది - అన్నారు నన్నయ గారు.**

ప్రజలు ఆలోచించటానికి, నిర్ణయాలు తీసుకోవటానికి, కార్యోన్ముఖులు కావటానికి తోడ్పడే వాస్తవ సమాచారం అందించేది మీడియా. ఒక సంఘటనకన్నా దానిగురించిన వాస్తవిక సమాచారాన్ని తెలిపేది వార్త. ఇవాళ సమాచార వ్యాప్తికి అనేకమార్గాలు ఉన్నాయి. పత్రికలు, ఛానల్స్, అంతర్జాలం, సోషల్ మీడియా. వేగం జర్నలిష్టుల వేదం అన్నట్లుగానే సమాచారాన్ని అందించటంలో వేగం విపరీతంగా పెరిగిందనటానికి కోవిడ్19 సందర్భమే ప్రత్యక్ష సాక్షి.

కోవిడ్19 ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేసిన... చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఈ పోరులో పోలీసులు, వైద్యులు, పారిశుధ్య కార్మికులతో పాటు మీడియా కీలక పాత్ర పోషించింది. పుకార్లు షికార్లు చేస్తున్న కాలంలో వాస్తవాలను ప్రజలకు అందించి సమాజానికి నాల్గవ స్థంబంగా నిలిచింది మీడియా. కోవిడ్ సమయంలో ప్రసార, ప్రచార మాధ్యమాలతో సమాజాన్ని అప్రమత్త చేసి నిరంతర వార్తా స్రవంతిని ప్రతిధ్వనించింది. భారతదేశంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల్లో విధి నిర్వహణలో కోవిడ్ సోకి కొందరు మీడియా మిత్రులు మరణించగా మరికొందరు ఆస్పత్రిపాలయ్యారు. అయినప్పటికి కోవిడ్ లాంటి క్లిష్ట కాలంలో ప్రాణాలను పణంగా పెట్టి పదండి ముందుకు, పదండి త్రోసుకు అంటూ ప్రజాక్షేమం కోసం పరుగులు తీసే మీడియా సేవలను స్మరిస్తూ ఈ జాతీయ సదస్సు (వెబినార్) నిర్వహిస్తున్నాం.

## ముఖ్య అతిథి



**ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు**
వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం



## సభాధ్యక్షులు

**ఆచార్య బట్టు గంగారావు గారు**
రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## ఆత్మీయ సందేశం



**ఆచార్య కొట్టి శ్రీరమేష్ గారు**
ప్రిన్సిపాల్, ఆర్ట్స్ అండ్ కామర్స్,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## కీలక ఉపన్యాసం



**దేవులపల్లి అమర్ గారు**
ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు

## ప్రధాన వక్తలు



**ఆచార్య పి. బాబివర్ధన్ గారు**
జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్,
ఆంధ్ర విశ్వవిద్యాలయం



**వర్ధెల్లి మురళి గారు**
ఎడిటోరియల్ డైరెక్టర్ & ఎడిటర్,
సాక్షి దినపత్రిక

## నిర్వహణ కార్యదర్శులు

- **ఎల్. శ్రీనివాసరావు గారు,**
  బ్యూరో ఇంచార్జ్, సాక్షి దినపత్రిక,
  తూర్పుగోదావరి జిల్లా
- **చింతాడ కృష్ణారావు గారు,**
  ఎడిషన్ ఇంచార్జ్, సాక్షి దినపత్రిక,
  తూర్పుగోదావరి జిల్లా.



**పువ్వల ఆనంద్**
సంచాలకులు, జాతీయ సదస్సు
పి.ఆర్.వో, మీడియా సెల్,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## సలహా మండలి

శ్రీ జి.ఎం.వి. రమణ, సాక్షి | శ్రీ వి. శంకర్, బిబిసి | శ్రీ ఎం. శ్రీరామమూర్తి, హెచ్.ఎం టీవీ
శ్రీ ఎం.హరీష్ కుమార్, సాక్షి టీవి | శ్రీ ఎస్. శివనారాయణరెడ్డి, దూరదర్శన్ | శ్రీ పి. గంగాధర్, సాక్షి

ఫ్రీ రిజిస్ట్రేషన్ : https://forms.gle/mpAMfZmbnNM2yxMi6

మరిన్ని వివరాల కొరకు : pro@aknu.edu.in

వెబినార్ వీక్షించండి

YOUTUBE LIVE ZOOM

# మీడియా సెల్

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

**&**

# సాక్షి దినపత్రిక

**సంక్షిప్త నివేదిక**

# నేషనల్ వెబినార్

# కోవిడ్ 19 – మీడియా సేవలు

**తేది :- 27-06-2020 & సమయం :- ఉదయం 10.00 నుండి**

నేషనల్ వెబినార్

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ & సాక్షి దినపత్రిక

# కోవిడ్ 19 – మీడియా సేవలు

**తేది :- 27-06-2020 & సమయం :- ఉదయం 10.00 నుండి**

| | | |
|---|---|---|
| **ఆహ్వానం** | **:** | **ఎల్. శ్రీనివాసరావు గారు,** |
| | | **బ్యూరో ఇంచార్జ్, సాక్షి దినపత్రిక, తూర్పుగోదావరి జిల్లా** |
| **సభాధ్యక్షులు** | **:** | **ఆచార్య బట్టు గంగారావు గారు** |
| | | **రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం** |
| **తొలిపలుకులు** | **:** | **ఆచార్య కొట్టి శ్రీరమేష్ గారు** |
| | | **ప్రిన్సిపాల్, ఆర్ట్స్ అండ్ కామర్స్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం** |
| **ముఖ్య అతిథి** | **:** | **ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు** |
| | | **వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం** |
| **కన్వీనర్ నోట్** | **:** | **పువ్వల ఆనంద్** |
| | | **పి.ఆర్.వో, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్** |
| **కీలక ఉపన్యాసం** | **:** | **దేవులపల్లి అమర్ గారు** |
| | | **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు** |
| **ప్రధాన వక్తలు** | **:** | **ఆచార్య పి.బాబివర్ధన్ గారు** |
| | | **ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖపట్నం** |
| | **:** | **వర్ధెల్లి మురళి గారు** |
| | | **ఎడిటోరియల్ డైరెక్టర్ & ఎడిటర్, సాక్షి దినపత్రిక** |
| **వందన సమర్పణ** | **:** | **చింతాడ కృష్ణారావు గారు,** |
| | | **ఎడిషన్ ఇంచార్జ్, సాక్షి దినపత్రిక, తూర్పుగోదావరి జిల్లా** |

"కోవిడ్ 19 మీడియా సేవలు" అనే అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం మరియు సాక్షి దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో 27-06-2020, ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. ఈ వెబినార్ కు కన్వీనార్ గా పి.ఆర్.వో పువ్వల ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్. శ్రీనివాసరావు, చింతాడ కృష్ణారావు వ్యవహరిస్తున్నారు. ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, కీలక ఉపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రధాన వక్తగా ఆంధ్ర విశ్వవిద్యాలయ జర్నలజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగ ఆచార్యులు పి. బాబివర్ధన్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో లాక్ డౌన్ విజయవంతం కావడానికి మీడియా విశేషమైన కృషి చేసిందని అన్నారు. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేసి అందరి హృదయాలను కదిల్చి వేసి వారిని క్షేమంగా స్వగ్రామాలకు చేరుకోవడంలో మీడియా కీలకంగా వ్యవహరించిందన్నారు. కోవిడ్ సమయంలో వెయి కళ్ళుతో ఎదురుచూసిన పాఠకులు, వీక్షకులు, శ్రోతలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజలందరిని మీడియా అప్రమత్తం చేసిందన్నారు. జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సమాజానికి ఏ విధమైన సమస్య వచ్చిన దానికి ఎదురుగా నిలబడి ప్రజల పక్షాన నిలిచేది మీడియా మాత్రమేనని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మీడియా వారధిగా ఉండి సేవలందించిందని తెలిపారు. సమాజానికి నాల్గొవ స్థంబంగా మీడియాకు ప్రాధన్యతనిచ్చారని దానిని బాధ్యతగా నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. కోవిడ్ సోకి తెలంగాణాలో మృతి చెందిన మనోజ్ ఆత్మకు శాంతి చేకురాలని వారి కుటుంబానికి ఆధరణ కలగాలని నివాలర్పించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విలువలతో కూడిన విభిన్న కోణంలో జర్నలిజం కోర్సును ప్రారంభించాలని అమర్ కోరారు. దీనిపై వీసీ సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిజం కోర్సును ఏర్పాటు చేస్తామన్నారు. ఆచార్య పి.బాబివర్ధన్ మాట్లాడుతూ సమాజానికి కళ్ళు, కాళ్ళు మీడియనే అని మీడియా సేవలను ప్రసంసించారు. విలువలు, నిబంధనలు, పరిమితులు, హద్దులులేని స్వేచ్చతో సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా వార్తలు వస్తున్న ప్రజలు పత్రికలను, న్యూస్ చానల్స్ ను మాత్రమే నమ్ముతున్నారని ఆ నమ్మకాన్ని జర్నలిస్టులు ఎప్పుడు కోల్పోకూడదని అన్నారు. రిజిస్ట్రార్ బట్టు గంగారావు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో మీడియా చేసిన సేవలను స్మరించేందుకు జాతీయ స్థాయి వెబినార్ ను నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. దేశం నలుమూల నుండి 550 మంది జూమ్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకొని నేషనల్ వెబినార్ లో ఆన్ లైన్ ద్వారా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సందేశకులుగా యూనివర్సిటీ ఈసీ మెంబర్లు ఆచార్య కొట్టి శ్రీరమేష్, సలహామండలి సభ్యులుగా డా.తలారివాసు, జి.ఎం.వి.రమణ, ఎం.శ్రీరామమూర్తి, బిబిసి శంకర్, సాక్షి హరేష్, యూనివర్సిటీ ఈసీ మెంబర్లు ఆచార్య టి.అశోక్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.రమనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మీడియా నేషనల్ వెబినార్ లో పాల్గొనే విధానం:-

- ఆహ్వాన పత్రికలో సూచించిన లింకును లేదా ఈ క్రింద సూచించిన లింకును క్లిక్ చేస్తే గూగుల్ ఫారం ఓపెన్ అవుతుంది. దానిలో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోండి.

  https://forms.gle/mpAMfZmbnNM2yxMi6

- మీ సెల్ ఫోన్ లో జూమ్ యాప్ ఇన్.స్టాల్ చేసుకోండి.
- నేషనల్ వెబినార్ కార్యక్రమానికి ముందుగా మీ మెయిల్ కు లింక్ వస్తుంది. ఆ లింక్ ద్వారా కార్యక్రమంలో పాల్గొనండి.
- రిజిస్ట్రేషన్ చేయించుకొని వెబినార్ లో పాల్గొన్న అభ్యర్థులకు ఫీడ్.బెక్ ఫారం వస్తుంది. దానిని పూర్తి చేస్తే విశ్వవిద్యాలయం తరుపున నేషనల్ వెబినార్ ఈ-సర్టిఫికెట్ మీకు అందుతుంది.

- ఫీడ్ బ్యాక్

  https://forms.gle/Dvin9PxhwBJUBqag6



https://youtu.be/9l5ssC1Wwpw

- యూట్యూబ్ లైవ్ వీక్షించండి.
- "కోవిడ్ 19 మీడియా సేవలు" అనే అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం మరియు సాక్షి దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో 27-06-2020, ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు నేషనల్ వెబినార్ ను లైవ్ టెలికాస్ట్ చేసాము. వివరాలను ఈ లింక్ ద్వారా వీక్షించండి.

వెబినార్ ఫోటో:-



## పేపర్ క్లిప్పింగ్స్:-

# మీడియా వల్లే గూటికి చేరిన వలసలు

- కోవిడ్19లో మీడియా సేవలు ప్రశంసనీయం
- నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు
- 'కోవిడ్- 19, మీడియా సేవలు' పై నేషనల్ వెబినార్
- నిర్వహించిన నన్నయ మీడియా సెల్, 'సాక్షి' మీడియా



వెబ్ సెమినార్‌లో ప్రసంగిస్తున్న వీసీ జగన్నాథరావు

**రాజానగరం:** ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ నియంత్రణకు ప్రకటించిన లాక్ డౌన్‌ను విజయవంతం చేయడంలో మీడియా విశేషమైన సేవలు అందించిందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'కోవిడ్-19, మీడియా సేవలు' అనే అంశంపై యూనివర్సిటీలోని మీడియా సెల్, 'సాక్షి' మీడియాతో కలిసి శనివారం నేషనల్ వెబినార్ నిర్వహించింది. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలోనూ, ప్రజల హృదయాలను కదిలించి, వారికి సహాయపడడంలోనే గాకుండా స్వగ్రామాలకు చేర్చడంలోనూ మీడియా నిర్వర్తించిన పాత్ర అభినందనీయమన్నారు. అలాగే కోవిడ్- 19 పై సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో కూడా మీడియా కీలక బాధ్యతలు పోషిస్తోందన్నారు.

**ప్రజల పక్షాన పోరాడేది మీడియా**

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ కీలకోపన్యాసం చేస్తూ సమాజంలో ఎలాంటి సమస్య వచ్చినా దానికి ఎదురు నిలబడి ప్రజల పక్షాన పోరాడేది మీడియా మాత్రమేనని పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కోర్సుగా ప్రవేశపెట్టి విద్యార్థులకు అందించాలని 'నన్నయ' వీసీని కోరారు. అందుకు వీసీ కూడా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కోవిడ్- 19 సమయంలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు విడిచిన పాత్రికేయుడు మనోజ్ మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ల విభాగం ఆచార్యుడు పి. బాబీవర్ధన్ మాట్లాడుతూ సమాజానికి కళ్లు, కాళ్లు మీడియాయే అన్నారు. విలువలు, నిబంధనలు, పరిమితులు, హద్దులు లేని స్వేచ్ఛతో సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా వార్తలు వస్తున్నప్పటికీ ప్రజలు పత్రికలను, న్యూస్ ఛానల్స్‌ను మాత్రమే నమ్ముతున్నారన్నారు. ఆ నమ్మకాన్ని జర్నలిస్టులు ఏనాడూ కోల్పోరాదన్నారు. 'నన్నయ' రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు అధ్యక్షతన జరిగిన ఈ నేషనల్ వెబినార్‌కి పీఆర్వో పువ్వల ఆనంద్ కన్వీనర్ గాను, 'సాక్షి' జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఎల్.శ్రీనివాసరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ చింతాడ కృష్టారావు ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వ్యవహరించారు. ఈసీ మెంబర్ డాక్టర్ కేపీఎస్ రమేష్, డాక్టర్ టి.అశోక్, డాక్టర్ బి.జగన్ మోహన్ రెడ్డి, సలహా మండలి సభ్యులు డాక్టర్ తలారి వాసు, ఎంవీ రమణ గంధం, ఎం. శ్రీరామ్మూర్తి, బీబీసీ న్యూస్ శంకర్, హరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రమణేశ్వరి పాల్గొన్నారు.

సాక్షి Sun, 28 June 2020
https://epaper.sakshi.com/c/53054751

# కరోనా వేళ మీడియా సేవలు ప్రశంసనీయం

## నన్నయ్య వర్సిటీలో మీడియా జాతీయ వెబ్‌నార్



**రాజమండ్రి, న్యూస్‌లీడర్, జూన్ 28 :** కోవిడ్ 19లో మీడియా సామాజిక బాధ్యతగా అందించిన సేవలు ఎంతో ప్రసంసనీయమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. "కోవిడ్ 19 మీడియా సేవలు" అనే అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌కు కన్వీనార్‌గా పీఆర్వో పువ్వల ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్. శ్రీనివాసరావు, చింతాడ కృష్ణారావు వ్యవహరిస్తున్నారు. ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, కీలక ఉపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రధాన వక్తగా ఆంధ్ర విశ్వవిద్యాలయ జర్నలజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగ ఆచార్యులు పి. బాబివర్ధన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో లాక్ డౌన్ విజయవంతం కావడానికి మీడియా విశేషమైన కృషి చేసిందని అన్నారు. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేసి అందరి హృదయాలను కదిల్చి వేసి వారిని క్షేమంగా స్వగ్రామాలకు చేరుకోవడంలో మీడియా కీలకంగా వ్యవహరించిందన్నారు. కోవిడ్ సమయంలో వెయి కళ్ళతో ఎదురుచూసిన పాఠకులు, వీక్షకులు, శ్రోతలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజలందరిని మీడియా అప్రమత్తం చేసిందన్నారు. జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సమాజానికి ఏ విధమైన సమస్య వచ్చిన దానికి ఎదురుగా నిలబడి ప్రజల పక్షాన నిలిచేది మీడియా మాత్రమేనని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మీడియా వారధిగా ఉండి సేవలందించిందని తెలిపారు. సమాజానికి నాల్గొవ స్థంబంగా మీడియాకు ప్రాధన్యతనిచ్చారని దానిని బాధ్యతగా నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. కోవిడ్ సోకి తెలంగాణాలో మృతి చెందిన మనోజ్ ఆత్మకు శాంతి చేకురాలని వారి కుటుంబానికి ఆధరణ కలగాలని నివాలర్పించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విలువలతో కూడిన విభిన్న కోణంలో జర్నలిజం కోర్సును ప్రారంభించాలని అమర్ కోరారు. దీనిపై వీసీ సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిజం కోర్సును ఏర్పాటు చేస్తామన్నారు. ఆచార్య పి.బాబివర్ధన్ మాట్లాడుతూ సమాజానికి కళ్ళు, కాళ్ళు మీడియనే అని మీడియా సేవలను ప్రసంసించారు. విలువలు, నిబంధనలు, వరిమితులు, హద్దులులేని స్వేచ్చతో సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా వార్తలు వస్తున్న ప్రజలు పత్రికలను, న్యూస్ చానల్స్ ను మాత్రమే నమ్ముతున్నారని ఆ నమ్మకాన్ని జర్నలిస్టులు ఎప్పుడు కోల్పోకూడదని అన్నారు. రిజిష్టార్ బట్టు గంగారావు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో మీడియా చేసిన సేవలను స్మరించేందుకు జాతీయ స్థాయి వెబినార్ ను నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. దేశం నలుమూలల నుండి 550 మంది జూమ్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకొని నేషనల్ వెబినార్‌లో ఆన్ లైన్ ద్వారా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సందేశకులుగా యూనివర్సిటీ ఈసీ మెంబర్లు ఆచార్య కొట్టి శ్రీరమేష్, సలహామండలి సభ్యులుగా డా.తలారివాసు, జి.ఎం.వి.రమణ, ఎం.శ్రీరామమూర్తి, బిబిసి శంకర్, సాక్షి హరేష్, యూనివర్సిటీ ఈసీ మెంబర్లు ఆచార్య టి.అశోక్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.రమనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లీడర్ Mon, 29 June 2020
www.leaderepaper.com/c/53071707

# మీడియా సేవలకు ప్రశంసలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కోవిడ్- 19లో మీడియా సామాజిక బాధ్యతగా అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. 'కోవిడ్- 19 మీడియా సేవలు' అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్‌ను నిర్వహించారు. ఈ వెబినార్‌కు కన్వీనర్‌గా పిఆర్‌ఒ పువ్వల ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్.శ్రీనివాసరావు, చింతాడ కష్టారావు వ్యవహరిస్తున్నారు. ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాధరావు, కీలకోపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రధాన వక్తగా ఆంధ్ర విశ్వవిద్యాలయ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాచార్యులు పి.బాబీవర్ధన్ హాజరయ్యారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విజయవంతానికి మీడియా విశేషమైన కషి చేసిందన్నారు. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేసి అందరి హదయాలనూ కదిలించిందన్నారు. వారు క్షేమంగా స్వగ్రామాలకు చేరుకోవడంలో మీడియా కీలకంగా వ్యవహరించిందన్నారు.

రిజిస్ట్రార్ బట్టు గంగారావు మీడియా సేవలను అభినందించారు.

Sun, 28 June 2020
epaper.prajasakti.com/c/53064297

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ & సాక్షి దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "<u>కోవిడ్ 19 – మీడియా సేవలు"</u> నేషనల్ వెబినార్ కు సహకరించిన అందరికి ధన్యవాదాలు.**

**పువ్వల ఆనంద్,**
**యూనివర్సిటీ పి.ఆర్.ఓ**
**కో.ఆర్డినేటర్ – మీడియా సెల్**
**ఆదికవి నన్నయ యూనివర్సిటీ**
**9701293231, 709 300 9120**
**pro@aknu.edu.in, anandanurpro@gmail.com,**